PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 22-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 198 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083

# ప్రజా క్షేమం

వ్యవసాయం, రైతు సంక్షేమం రూ.23,179 కోట్లు విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు మౌలిక సదుపాయాలు రూ.47,267 కోట్లు




# సామాజిక న్యాయం

## వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమానికి పెద్దపీట

రైతు భరోసా : రూ. 18,000 కోట్లు చేయూత పెన్షన్లు : రూ. 14,861 కోట్లు విద్యుత్ రాయితీ (వ్యవసాయం) : రూ. 14,000 కోట్లు ఇందిరమ్మ ఇళ్లు : రూ.5,500 కోట్లు ఉపకార వేతనాలు : రూ.4,343 కోట్లు మహాలక్ష్మి పథకం (ఉచిత బస్సు ప్రయాణం) : రూ.4,305 కోట్లు కల్యాణలక్ష్మీ పథకం : రూ.3,683 కోట్లు వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ : రూ.3,500 కోట్లు గృహజ్యోతి (ఉచిత విద్యుత్) : రూ.2,080 కోట్లు రాజీవ్ ఆరోగ్యశ్రీ (వైద్య సేవలు) : రూ.1,143 కోట్లు మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ (రూ.500) : రూ.723 కోట్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా : రూ.600 కోట్లు

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ , ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారంటీల' అమలుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన ఈ బడ్జెట్లో కేవలం ఆరు గ్యారంటీల కోసమే మొత్తం రూ.50,713 కోట్లు కేటాయించడం గమనార్హం. అయితే, ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే.. గత ఏడాది ఆరు గ్యారంటీల అమలుకు బడ్జెట్లో రూ.56, 084 కోట్లు కేటాయించగా, ఈసారి మాత్రం రూ.50,713 కోట్లు మాత్రమే నిధులు కేటాయించారు. దీంతో ఈ ఏడాది ఆరు గ్యారంటీల అమలుకు రూ.5,371 కోట్ల మేర నిధులు తగ్గాయి.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు




- ఇరాన్ -ఇజ్రాయెల్ ఉద్రిక్తతలతో లాభాలు కోల్పోయిన స్టాక్ మార్కెట్లు
- అమ్మకాల ఒత్తిడికి కారణమైన పెరిగిన చమురు ధరలు
- రికార్డు కనిష్ఠ స్థాయికి పడిపోయిన రూపాయి మారకం విలువ
- రియల్టీ షేర్లు నష్టపోగా ఫార్మా, పీఎస్‌యూ బ్యాంకులకు కలిసొచ్చిన రోజు నిఫ్టీకి 23,350 వద్ద కీలక నిరోధం ఉందని చెబుతున్న నిపుణులు

## మెడికల్ సీట్ల భర్తీ వ్యవహారం.. సుప్రీం కోర్టుకు యాజమాన్యాలు



తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మెడికల్ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాలల యాజమాన్యాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28తో కౌన్సెలింగ్ ముగిసిందని, అప్పటికి ఏపీలో 246, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లాయి.

## బడ్జెట్ సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి

- 2026 వార్షిక బడ్జెట్ సమర్పణ
- అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తున్నాం
- ఆర్థిక క్రమ శిక్షణను పాటిస్తున్నాం
- మేం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నాం
- గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసింది
- అసెంబ్లీలో స్పష్టం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ రాష్ట్ర శాసనసభకు 2026-27 వార్షిక బడ్జెట్ ను శుక్రవారం సమర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖా మంత్రి విక్రమార్క మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వంలో వరుసగా నాల్గవసారి 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ను ప్రవేశపెట్టే అవకాశం తనకు కల్పించిన తెలంగాణ ప్రజానీకానికి,ప్రభుత్వానికి, కాంగ్రెస్ నాయకత్వానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## ప్రజా పాలన ప్రభుత్వం బడ్జెట్లో

# బడుగులకు పెద్దపీట

- అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత
- ఇది ప్రజా సంక్షేమ బడ్జెట్ మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్ లో సంక్షేమ పథకాలకు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పించారని పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కు 2025-26 బడ్జెట్ కంటే అదనంగా దాదాపు వెయ్యి కోట్లు ప్రతిపాదించి ఈసారి 2026-27 బడ్జెట్ లో 12511 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం రాగానే 48 గంటల్లో ఆర్టీసీ మహిళలకు వచ్చిన బస్సు ప్రయాణం ప్రారంభించామని మహిళలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం బడ్జెట్ నిధులు కేటాయించిందన్నారు. 2026-27 లో మహా లక్ష్మీ పథకం కింద 4305 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు.

## భట్టి బడ్జెట్.. బోగస్ బడ్జెట్



**'భట్టి బడ్జెట్.. బడా జూటా బడ్జెట్, బోగస్ బడ్జెట్' అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.**

బడ్జెట్‌లో సకల జనులకు దక్కింది సున్నా మాత్రమేనని.. అంకెలు, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. తెలంగాణను, హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేయడం తప్ప.. భట్టి ప్రవేశ పెట్టిన పద్దులో ఏమీ లేదని దుయ్యబట్టారు. తమ హయాంలో అప్పులు చేసి.. ఆస్తులు సృష్టించామని, కాంగ్రెస్ రూ.3.5లక్షల కోట్ల అప్పుతో ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు.కర్షకులకు రైతు భరోసా ఎగ్గొట్టినందుకు క్షమాపణ చెబుతారని భావిస్తే.. ఇష్టారీతిన అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. పెట్టుబడుల విషయంలోనూ కట్టుకథలే చెప్పారని, అక్రమ సంపాదన దాచుకునేందుకు విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో జీఎస్‌డీపీ వృద్ధి 12.50శాతం ఉండగా.. కాంగ్రెస్ పాలనలో 10.07 శాతానికి తగ్గిందన్నారు. బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ చేతగాని తనం అర్థమైందని హరీశ్‌రావు విమర్శించారు.

# తుజాల్‌పూర్ లో పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం..

మేకార్తి దినపత్రిక,

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం తుజాల్‌పూర్ గ్రామంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా శివరామ మందిరంలో నూతన పంచాంగం చదివి వినిపించారు. అలాగే హైందవసేన తుజాల్‌పూర్ ఆధ్వర్యంలో భక్తులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి ప్రవిత శ్రీనివాస్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, ఉపసర్పంచ్ రంగయ్యగారి లక్ష్మారెడ్డి మరియు , హైందవ సేన కమిటీ అధ్యక్షుడు అందె ఆనంద్ కుమార్ , బీబీపేట్ ఎస్ఐ కొండా విజయ్, శివరామ మందిర దేవాలయం కమిటీ సభ్యులు , హైందవ సేన కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మద్నూర్ గ్రామ రక్షణకు 'నిఘా' కవచం..

**– గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రజల భాగస్వామ్యంతో 8 సీసీ కెమెరాల ఏర్పాటు**

**– సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్ఐ ఏ. మోహన్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక,



మద్నూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజల స్వచ్ఛంద సహకారంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా ఏర్పాటు చేసిన 08 అత్యాధునిక సీసీ కెమెరాలను మద్నూర్ ఎస్ఐ ఏ. మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేరాల నియంత్రణ ప్రజల భద్రతను బలోపేతం చేయడంలో సీసీ కెమెరాలు అత్యంత సమర్థవంతమైన ఆయుధాలని తెలిపారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని, గ్రామంలో 24 గంటల పాటు నిరంతర నిఘా ఉంచడం ద్వారా నేరగాళ్లలో భయం కలుగుతుందని, అలాగే ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను వేగంగా గుర్తించి పట్టుకోవడంలో పోలీసులకు ఇవి ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మద్నూర్ ప్రధాన రహదారిని కవర్ చేసే విధంగా 2 కెమెరాలు అమర్చడం ద్వారా అనుమానాస్పద వాహనాలు వ్యక్తుల కదలికలను నిశితంగా గమనించవచ్చని ఎస్ఐ వివరించారు. గ్రామ భద్రత కోసం ప్రజలు మరియు పంచాయతీ పాలకవర్గం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కెమెరాల ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమని కొనియాడారు. ప్రజలు పోలీసులు సమన్వయంతో పనిచేస్తేనే నేరరహిత సమాజాన్ని నిర్మించవచ్చని, ముఖ్యంగా రాత్రి వేళల్లో తెల్లవారుజామున బయటకు వెళ్లే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చొరవ చూపిన మద్నూర్ గ్రామ ప్రజలను, పాలకవర్గాన్ని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలోని ప్రతి గ్రామం సీసీ నిఘా నీడలోకి రావాలని, తద్వారా పటిష్టమైన భద్రతా వలయాన్ని నిర్మించవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ పోలీస్ సిబ్బంది మరియు మద్నూర్ గ్రామ సర్పంచ్ ఉష సంతోష్, పంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షునిగా గడప దేవేందర్..

**–మైనంపల్లి హనుమంతరావు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గడప దేవేందర్**

మేకార్తి దినపత్రిక,



మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కీలక నియామకం చోటుచేసుకుంది. పార్టీ బలోపేతం లక్ష్యంగా, గడప దేవేందర్ ను జిల్లా కాంగ్రెస్ టి.డి.సి.సి. ఉపాధ్యక్షుడు నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ పి. మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. గడప దేవేందర్ మత్స్య శాఖ మెదక్ జిల్లా చైర్మన్గా కొనసాగిస్తూ మరో పదవి రావడంతో పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ నియామకంతో జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు గడప దేవేందర్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు,కి మైనంపల్లి రోహిత్ రావు ఎమ్మెల్యే మెదక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "మీ ప్రేమే నా బలం -- మీతో ఈ బంధమే నా ఊపిరి. మీ అందరి ఆశీస్సులతో మరింత బాధ్యతగా, శక్తివంతంగా పనిచేస్తాను. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను" అని ఆయన స్పష్టం చేశారు.ఈ నియామకం ద్వారా మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు లభిస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బడ్జెట్ సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు 2026 – 27వార్షిక బడ్జెట్ ను శుక్రవారం సమర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖా మంత్రి విక్రమార్క మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వంలో వరుసగా నాల్గవసారి 2026–27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ను ప్రవేశపెట్టే అవకాశం తనకు కల్పించిన తెలంగాణ ప్రజానీకానికి, ప్రభుత్వానికి, కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అని పేర్కొన్నారు. డా. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన అడుగుజాడల్లోనే నడుస్తూ మా పాలన సాగిస్తున్నాం, తాము పాలకులం కాదు, ప్రజలకు సేవకులం అని అన్నారు. ప్రజలు మాకు అప్పగించిన ఈ అధికారాన్ని ఒక బాధ్యతగా భావించి, ప్రజా సంక్షేమం, అభివృద్ధేధ్యేయంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకుపోతున్నాం అని అన్నారు. మనల్ని మనం తెలుసుకునే ఉత్తమ మార్గం ఏమిటంటే, ఇతరులకు సేవ చేయడంలో మనల్ని మనం మరిచిపోవడం అని ఆనాడు మహాత్మాగాంధీ చెప్పిన విషయాలను గుర్తు చేశారు. తమ ప్రభుత్వం ఈ రెండేళ్ళ పాలనలో ప్రజలకు మేమిచ్చిన వాగ్దానాలను, వారు మాపై పెట్టుకున్న ఆశలను సంతృప్తికరమైన స్థాయిలో నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక వ్యవస్థల విధ్వంసాన్ని సరిచేస్తూ, పాత అప్పులను, వాటి వడ్డీలను కట్టుకుంటూనే పాలనను గాడిలో పెట్టామని, ఆర్థిక క్రమ శిక్షణను పాటిస్తూనే, ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలన్నదే మా లక్ష్యం. అందుకోసమే అహర్నిశలు శ్రమిస్తున్నాం అని అన్నారు. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ధీరోదాత్తుడు ఎన్నడూ తనకెదురైన అవరోధాలకు బెదరడు. అవరోధాలనే అవకాశాలుగా మలచుకొని ముందుకు సాగుతాడు. మేమెంచుకున్న లక్ష్యాలవైపు అడుగులేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయక ముందుకు సాగుతున్నాం అని స్పష్టం చేశారు.

ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం. ప్రతిపైసకు మేం కాపలాదారులుగా ఉంటున్నాం అని అన్నారు. ఆదర్శవంతమైన పాలనలో రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా నిలబెడుతున్నాం అని తెలిపారు. సుస్థిర రాజకీయ వ్యవస్థ, పటిష్ఠమైన ప్రణాళిక, దూరదృష్టి, ప్రజలకు మేలుచేయాలనే పట్టుదల మమ్మల్ని నడిపిస్తున్నాయి. ప్రపంచ పరిస్థితులు ఏ విధంగా ఉన్నా... తెలంగాణ ప్రజానీకం పట్ల, వారి అభ్యున్నతి పట్ల అత్యున్నతమైన చిత్తశు ద్ధితో ఈ బడ్జెట్ ను రూపకల్పన చేశామన్నారు. బడ్జెట్ అంటే సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు, ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు. బడ్జెట్ ప్రజల జీవనస్థితిగతుల మార్పుకు దోహదపడే లెక్కలు అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆశయాలను నిజం చేసే సంకల్ప పత్రమే ఈ బడ్జెట్. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అద్దం పట్టేలా దీన్ని రూపొందించాము. రాజ్యాంగ విలువలకు కట్టుబడి, పారదర్శకతతో పాలన సాగిస్తున్నామన్నారు. గొప్పల కోసం మేం అబద్ధాలు చెప్పం. ఈ ప్రభుత్వం వాస్తవాల పునాదుల మీద పని చేస్తుందన్నారు. మభ్యపెట్టే మాయమాటలు చెప్పడం ప్రశ్నించిన వారిని దూషించడం మా నైజం కాదు. బాధ్యతతో ఎవరు ప్రశ్నించినా బాధ్యతతోనే వారికి సమాధానం చెబుతాం. అది ప్రజల పట్ల,ప్రజాస్వామ్యం పట్ల మాకున్న చిత్తశుద్ధి అని అన్నారు. అనేక సవాళ్ళు ఆర్థిక ఒత్తిడులను ఎదుర్కొన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రం "బూడిదలో నుంచి ఫీనిక్స్ పక్షి మళ్ళీ లేచినట్లు" అభివృద్ధి దిశగా వడివడిగాముందుకు సాగుతోందన్నారు. ప్రజల సంకల్పం, ప్రభుత్వ దృఢ నిశ్చయంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పకడ్బందీగాపునాదులు చేస్తున్నామన్నారు. ఈ బడ్జెట్ లో రైతు సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య, ఆరోగ్యం, విద్యార్థులకు పౌష్టికాహారం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, తెలంగాణను సుస్థిరమైన అభివృద్ధి వైపుకి నడిపించేదిగా రూపొందించామని సగర్వంగా తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు.

# బడ్జెట్ అంకెల సంఖ్యలు కాదు

**– ఆధ్యాత్మిక పర్యాటక రంగాల అభివృద్ధి**

**– నూతన క్రీడా విధానానికి శ్రీకారం**

అక్షరాలు మాత్రమే కాదు... మన జీవితం. మన భవిష్యత్తు. కలలు కనే యువతకు భవిష్యత్తుపై ఆశ కల్పించడం ఆసరా కోసం చూసే బలహీనులను ఆదుకోవడం నీడలేని వారికి నీడకల్పించడం... పంటపొలాలకు నీళు పారించడం... ఫలసాయం పెంచడం కష్టపడే వారికి పని కల్పించడం ఇష్టపడేలా పాలన అందించడం ఒక్క మాటలో చెప్పాలంటే నేను ప్రతిపాదిస్తున్న ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశా దీపం అని పేర్కొన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేసి ఆర్భాటాలకు పోకుండా ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల ప్రతిరూపం. పీడిత, తాడిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఇస్తున్న భరోసా అని అన్నారు. ఒకవైపు ఆర్థికపరమైన ఒడిదుడుకులు ఎన్ని ఎదురైనా, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఏమాత్రం నిధుల కొరత రాకుండా ఈ బడ్జెట్ను సమతుల్యంగా రూపొందించాం. పన్నుల భారంతో సామాన్యుడి పైన భారం మోపకుండా, ఉన్న వనరులను సద్వినియోగం చేస్తూ, కొత్త సంపదను సృష్టించి దానిని ప్రజలకు పంచడమే మా ప్రజా ప్రభుత్వ ఆర్థిక విధానం అని తెలిపారు. "పేదవాడి కన్నీరు తుడిచిన నాడే నిజమైన అభివృద్ధి"అన్న మహాత్మా గాంధీ మాటలనుఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ఈ రెండేళ్ల మా పాలన, పదేళ్ల విధ్వంసాన్ని సరిదిద్దే పునాది ఈ బడ్జెట్. ఆ పునాదిపై ఒక సుందరమైన, సుసంపన్నమైన, ప్రశాంతమైన తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించే బ్లూ ప్రింట్. ప్రతిపక్షాలు కేవలం విమర్శలకే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధికి నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇవ్వాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధానలక్ష్యం. రాష్ట్ర దేవాదాయ శాఖ తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థతో కలిసి రాష్ట్రంలో తొమ్మిది కొత్త పవిత్రయాత్రా సర్క్యూట్లను ప్రారంభించింది. ఈ యాత్రా సర్క్యూట్ ద్వారా భక్తులకు వసతి సదుపాయాలు, ప్రత్యేక దర్శనం, పర్యాటక సౌకర్యాలు అందించబడుతున్నాయి. యువతే రాష్ట్ర భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు. వారిలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, పారదర్శకనియామక ప్రక్రియద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించారు. గత ఏడాది డిసెంబర్ 13, 2025 ఉప్పల్ రాజీవ్ గాంధీ యువజన సర్వీసులు క్రీడల అభివృద్ధి ప్రతిష్ఠాత్మకంగా గోదావరి పుష్కరాలు అంతర్జాతీయ స్టేడియం వేదిక అయింది. ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజం 'లియోన్ లేస్సి' హైదరాబాద్ గడ్డపైకి తీసుకురావడం ప్రభుత్వ దర్శన్ కథకు క్రీడల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనం అని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి దోహదపడింది. ఈ చారిత్రాత్మక ప్రదర్శన మ్యాచ్ లో సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది యువతలో అపూర్వమైన క్రీడాస్ఫూర్తిని రగిలించింది. అట్టడుగు స్థాయి నుండి ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో ఎంపికచేసిన లేదా ప్రతిభవంతులైన పిల్లలకు లియోన్ మెస్సి బృందంతో ప్రత్యేక ఫుట్ బాల్ లీక్ ను ఏర్పాటు చేశారు. ప్రపంచ స్థాయి ఆటగాళ్ల చేతుల మీదుగా ఆపిల్లలు శిక్షణపొందడం రేపటి తెలంగాణ క్రీడా భవిష్యత్తుకు వేసి నబలమైనపునాది. రాష్ట్రాన్ని 2047నాటికి దేశానికి స్పోర్ట్స్ క్యాపిటల్ గా మార్చేందుకు ఈ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. తెలంగాణ స్పోర్ట్స్ ఇంట్లో రాష్ట్ర నూతన క్రీడా విధానాన్ని ప్రభుత్వం ఆవిష్కరించింది. రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధికోసం 9 కీలక ఎంఓయూలు చేసుకున్న విషయాన్ని వెల్లడించారు. వివిధ క్రీడల్లో ప్రత్యేక శిక్షణతో పాటు క్రీడాకారులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. గురుకులాల్లోని విద్యార్థులను జల్లెడపట్టి ప్రతిభావంతులను ఎంపిక చేసి ప్రత్యేకంగా శిక్షణ అందించాలని మా ప్రభుత్వంనిర్ణయించింది అని తెలిపారు. రాష్ట్ర యువత క్రీడా రంగంలో ప్రత్యేక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వీలుగా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి జి.ఎం.సి. బాలయోగి హాకీ మైదానంలో ప్రతిష్టాత్మక మహిళల హాకీ వరల్డ్కప్క్వాలిఫయర్స్'కు ఆతిథ్యం ఇవ్వడంతెలంగాణ రాష్ట్రానికి దక్కిన అరుదైన గౌరవం. ఎనిమిది దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ అంతర్జాతీయ టోర్నమెంట్ వేదిక కానున్నట్లు వెల్లడించారు. భారత మహిళలు హాకీ టీ ప్రపంచకప్ కి చిన్నవయసులోనే అట్టడుగుస్థాయి (గ్రాస్రూట్) నుండి. ప్రతిభావంతులను గుర్తించి, వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేలక్ష్యంగా పనిచేస్తోంది. ఇందులో భాగంగా, గత రెండేళు గా పారా స్పోర్ట్స్ సహా 40 క్రీడా విభాగాల్లో' సీ ఎంకప్ టోర్నమెంట్లను ప్రవేశపెట్టడం జరిగింది. విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేస్తున్నాం. అలాగే, విశేష ప్రతిభ సాధించింది. కనబరిచిన పిల్లలను గుర్తించి, వారికి ఉన్నతస్థాయి శిక్షణను అందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగాన్నిసమగ్రంగా అభివృద్ధిచేయడానికి మా ప్రభుత్వం తెలంగాణ టూరిజం పాలసీ 2025–2030ను ప్రకటించి అమలు చేస్తున్నది. ఈ పర్యాటక విధానం ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాలను విస్తరించడంమరియు స్థానిక కళలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి లక్ష పెట్టుకున్నాము. ఈవిధానానికి ప్రైవేటురంగంనుండి విశేషస్పందనలభించింది. తద్వారా 25,000 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు ప్రతిపాదనలదశలో ఉన్నాయి. చరిత్రలో మొదటిసారిగా హైదరాబాద్ లో మిస్ వరల్డ్పోటీలు నిర్వహించడంతో ప్రపంచం దృష్టిని హైదరాబాద్ ను ఆకర్షించిందన్నారు. ఈ బడ్జెట్ లో పర్యాటక రంగానికి 1,224 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. పన్నెండేళ్లకు ఒకసారి అత్యంత పవిత్రంగా జరుపుకునే గోదావరి పుష్కరాలు తెలంగాణ రాష్ట్రంలో 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు జరగనున్నాయి. ఈ పవిత్ర దినాల్లో సుమారు 8 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా 'కుంభమేళా' తరహాలో ఈ పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ పుష్కరాల నిర్వహణ మరియు రోడ్ల విస్తరణ, కొత్త ఘాట్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఏర్పాట్లను పర్యవేక్షించడానికి మంత్రి వర్యులు డి. శ్రీధర్ బాబు నేతృత్వంలో ఒక ప్రత్యేక క్యాబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, భద్రత, రద్దీ నియంత్రణకోసం ఆధునిక సాంకేతికతను వినియోగించేచర్యలు తీసుకుంటోంది. ఈ గోదావరి పుష్కరాల నిర్వహణ కొరకు ఈ బడ్జెట్ లో 500 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు.

# ప్రజా పాలన ప్రభుత్వం బడ్జెట్ లో బడుగులకు పెద్దపీట

ప్రజాపాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్ లో సంక్షేమ పథకాలకు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పించారని. పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కు 2025–26 బడ్జెట్ కంటే అదనంగా దాదాపు వెయ్యి కోట్లు ప్రతిపాదించి ఈసారి 2026–27 బడ్జెట్ లో 11 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం రాగానే 48 గంటల్లో ఆర్టీసీ మహిళలకు వచ్చిన బస్సు ప్రయాణం ప్రారంభించామని మహిళలకు ఎక్కడ ఇబ్బంద లేకుండా ప్రభుత్వం బడ్జెట్ నిధులు కేటాయించిందన్నారు. 2026–27 లో మహా లక్ష్మీ పథకం కింద 4305 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ లో కొత్త పథకాలు ప్రారంభించారని తెలిపారు. 2026–27 వార్షిక బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నూతన పథకాలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమం కొరకు సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా పేద, మధ్యతరగతి, ధనిక అని తేడా చూడకుండా రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల జీవిత బీమా అందించే విధంగా జూన్, 02, 2026 నుండి "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం" ను ప్రారంభించబోతుంది. ఈ పథకానికి బడ్జెట్ లో రూ.4,000 కోట్లు ప్రతిపాదించారు. చాలా సంవత్సరాలు ఎదురు చూస్తున్న వృద్ధులకు, వికలాంగులకు ప్రభుత్వం శు భవార్త తెలిపింది. చేయూత పథకానికి అర్హులైన వారికి 2 లక్షల నూతన పెన్షన్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పథకం మొత్తానికి బడ్జెట్ లో రూ. 14,861 కోట్లు ప్రతిపాదించారు. కొత్త పెన్షన్లు ప్రకటించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులకు వికలాంగులకు తదితరులు ఎంతో లబ్ధి చేకురుతుందని పొన్నం ప్రభాకర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# చలో అసెంబ్లీనీ జయప్రదం చేయండి

– జేఏసీ చైర్మన్ వకుళాభరణం నర్సయ్య పంతులు.



మేకార్తి దినపత్రిక మార్చి 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 26 న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ను నిర్వహిస్తున్నామని ఈ ముట్టడి కార్యక్రమానికి చేర్యాల డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలలోని,అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని చైర్మన్ వకుళభరణం నర్సయ్య పంతులు విజ్ఞప్తి చేశారు. చేర్యాల లోని వాసవి గార్డెన్ లో జరిగిన సన్నాహక సమావేశం ముస్త్యాల నాగేశ్వర్ రావు అధ్యక్షతన జరిగింది, ఈ సమావేషంలో చైర్మన్ నర్సయ్య పంతులు పాల్గొని మాట్లాడుతూ,అన్ని అరహతలూ కలిగి ఉన్న చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఐన చేర్యాల ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు,2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని,అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావోస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంలో కాలయాపన చేస్తుందనీ ఆయన విమర్శించారు, కొత్త ప్రభుత్వం ఏర్పడిన మొదటి అసెంబ్లీ సమావేశంలో శాసన సభ్యులు డాక్టర్ పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని హంగులు అర్హతలు ఉన్న చేర్యాల ను రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని కోరారు, అదే సమావేశం లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కు తమ మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు,కానీ ఈ మధ్య కాలంలో ప్రభుత్వం ములుగు జిల్లా ఏటూరు నాగారం ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించిందని,కానీ చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడానికి కాలయాపన ఎందుకని ఆయన అన్నారు,ఇంకా ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరుతూ ఈ నెల 26 వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించామని , ఆ అసెంబ్లీ ముట్టడి చేర్యాల డివిజన్ లోని అన్ని గ్రామాల ప్రజలు, అన్ని పార్టీల నాయకులు, ప్రజాస్వామిక వాదులు,మేధావులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు,ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ బాల్ నర్సయ్య, వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా శ్రీదర్, కౌన్సిలర్లు కమలాపురం గీతాంజలి, నిమ్మ సుప్రజా రాజీవ్ రెడ్డి,బునాద్రి సురేష్, వీర బత్తినీ సదానందం, ఏండి బబ్లూ, సర్పంచ్ లు గొర్రె శ్రీనివాస్, కాశెట్టి పాండు, ఉపేందర్ ర్రెడ్డి, సిద్ధిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అముదాల మల్లారెడ్డి గారు, సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వర్ రావు, జిల్లాప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్, బీజేపీ నాయకులు పోతుగంటి రాందాస్, పట్టణ ఇంచార్జీ మండల సహాయ కార్యదర్శి రామగళ్ల నరేష్, పట్టణ కమిటి సభ్యులు చుంచు అశోక్, కనక బాబు, రాళ్లబండి నాగరాజు,పట్టణ కార్యదర్శి మండల కార్యదర్శి బండకింది అరుణ్, జిల్లా కార్యదర్శి భూమిగారి రాజేందర్, నాయకులు ఇప్పకాయల శోభా, దాసరి ప్రశాంత్, రాళ్లబండి భాస్కర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి లేని అనాధను మా తండ్రిని కాపాడండి శ్రీనాథ్

మేకార్తి దినపత్రిక, మార్చు 21 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన పల్లటి రాజయ్యకు నిన్న రాత్రి పక్షవాతం రావడంతో సిద్దిపేటలోని లోహిత్ సాయి హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతున్నాడు వీరిది చాలా బీద కుటుంబం చేతిలో చిల్లిగవ్వలేక దాతల సహాయం కొరకు ఎదురుచూపులు వీరికి 12 సంవత్సరాల కుమారుడు శ్రీనాథ్ ఉన్నాడు పక్షవాతం రావడంతో దిక్కు తోసని స్థితిలో అనాధగా ఉన్నాడు గతంలో మా అమ్మ, అక్క,అన్న, అనారోగ్యంతో బాధపడుతూ ఉన్న సందర్భంలో లక్షల రూపాయల్లో ఖర్చుపెట్టిన చివరకు ప్రాణాలు వదిలారు మిగిలింది మేమిద్దరమైన నిన్న రాత్రి మా నాన్న రాజయ్యకు పక్షవాతం రావడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు దయచేసి మీకు తోచిన సహాయం అందించి మా నాన్న ప్రాణాలను కాపాడాలని కుమారుడు శ్రీనాథ్ కోరుతున్నాడు ఆర్థిక సహాయం అందించాల్సిన ఫోన్ నెంబర్ ఫోన్ పే నంబర్. 9618751687. పల్నాటి రాజయ్య

## చేర్యాలలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు.

మేకార్తి దినపత్రిక మార్చి 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.





ముప్పై రోజులు కఠిన ఉపవాస దీక్షల అనంతరం ముస్లింలు మైనారిటీలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ పండుగ వేడుకలు సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాహ్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దేశం మొత్తం శాంతి, సౌభ్రాతృత్వంతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ముస్త్యాల అరుణ బాలనర్సయ్య వైస్ చైర్‌పర్సన్ మెడిశెట్టి ఉమా శ్రీధర్ లు ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ఇదే విధంగా సోదర భావంతో ప్రతి సంవత్సరం పండుగలు జరుపు కోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మజ్జీద్ షూరా కమిటీ సభ్యులు రహీం, ఆదిల్,బడేమియా, వలి బాగన్ ఇక్బాల్, ముబీన్ అర్షద్, రఫ్ఫుత్, షరీఫోద్దీన్, ఇమ్ము,మొహమ్మద్ సలీం,మొహమ్మద్ అమ్జద్, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ వేడుకలు





పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున హాజరైన అఖిలపక్ష నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

మేకార్తి దినపత్రిక, మార్చ్ 21 ముస్తాబాద్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో రంజాన్ పండుగ వాతావరణంతో కళకళలాడింది.అనంతరం కరీంనగర్ జిల్లా మాజీ కో ఆప్షన్ నెంబర్ సర్వపాషా మసీదులో మాట్లాడుతూ, రాష్ట్రములో ఉన్న మైనార్టీ సోదరి సోదరమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ సోదరులకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం, వాటా కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని స్పష్టం చేశారు. “ఎవరెంతో వారికంతా” అనే నినాదంతో సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా ఉండాలని పేర్కొన్నారు. మైనార్టీ వర్గాల అభివృద్ధి, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, అన్ని వర్గాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఐక్యతను చాటుతూ రంజాన్ పండును అలైబాలై చిన్న పెద్ద కలిసి శుభాకాంక్షలు పరస్పరం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ,ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేంద్ర రావు ,పట్టణ అధ్యక్షులు ఏదండి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ ఓరగంట తిరుపతి ,అగుల్ల రాజేష్, దిటి నరసింహులు, మట్ట రమణారెడ్డి, చెవుల మల్లేష్ ,కోడె శ్రీనివాస్, చిన్న అంజిరెడ్డి ,అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈగ్గాలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మేకార్తి దినపత్రిక మార్చి 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
జనగామ జిల్లా కేంద్రంలో ఈద్గాలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , చెంచారపు బుచ్చిరెడ్డి ,వార్డ్ కౌన్సిలర్లు బాల భరద్వాజ్, నీరటి రజిని ,పాము కుంట్ల ప్రసాద్,సీనియర్ నాయకులు మెడ శ్రీనివాస్ ,జమాల్ షరీఫ్, జాఫర్ షరీఫ్,బక్క శ్రీనివాస్, వివిధ వార్డ్ అధ్యక్షులు ఆరేళ్ల విజయకుమార్ కడారు ప్రవీణ్ కుమార్ , నాయకులు తోట సత్యం, అజార్, ఖాదర్, రామచందర్,యాదగిరి,తారిఖ్, గౌస్, ముజ్జు, ప్రభాకర్ యాదవ్,రఘు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నే విక్రయించి మద్దతు ధర పొందాలి

– దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డ.



మేకార్తి దినపత్రిక 21. మార్చి సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.
సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ.. రైతులు మక్కలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. రైతులు మొక్కజొన్నలను శుభ్రం చేసి నిర్ణీత తేమ శాతం వచ్చేవరకు ఆరబెట్టాలని రైతులకు సూచించారు. నాణ్యతతో కూడిన మక్కలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంటాలను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్ గుప్తా,దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, అక్బర్ పేట సర్పంచ్ మండల కుమార్, బేగంపేట సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్లపల్లి బాలగౌడ్,నగరం లక్ష్మీ, కడవెరుగు రమేష్, కూతురి సుమలత, మండల నర్సింలు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు శేరిపల్లి స్వామి, ఎర్రోళ్ల బాలనర్సు, సతీష్, మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచులు గుండా శంకర్, ప్రతాప్, పేర్కమధు కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, భీమ్రావు, సోలిపేట ప్రసాద్ రెడ్డి గార్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వేముల వీరేశం కు శుభాకాంక్షలు తెలిపిన అడ్వకేట్ గాదే గీత.



మేకార్తి దినపత్రిక మార్చి 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత విదాన సభ “ప్రభుత్వ విప్” గా నియమించబడిన, నకిరేకల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్, వేముల వీరేశం ని నకిరేకల్ పట్టణం వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేయడం జరిగింది. ప్రజా నాయకుడికి ప్రజా పాలనలో దక్కిన అరుదైన గౌరవం ఇది. భవిష్యత్తులో ఇంకా పెద్దపెద్ద పదవులు వీరేశంకురావాలని, హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాదే గీత అడ్వకేట్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోకుల నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులను పెంచాలి.

– తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకట మావో.



మేకార్తి దినపత్రిక మార్చి 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
రాష్ట్ర బడ్జెట్లో గత సంవత్సరం కేటాయించిన దానికంటే 1260 కోట్లు వ్యవసాయ రంగానికి తగ్గించడం సరైంది కాదని రాష్ట్ర రైతాంగాన్ని వ్యవసాయ రంగాన్ని రేవంతు సర్కారు విస్మరించడమే ఇందుకు నిదర్శనమని రైతులను చిన్నచూపు చూసే ప్రభుత్వాలు ఎంతో కాలం నిలువ లేవని వెంటనే వ్యవసాయ రంగానికి కేటాయించిన బడ్జెట్ను సవరించి పెంచాలని తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో కొంగరి వెంకట మావో మాట్లాడుతూ ప్రస్తుత బడ్జెట్లో వ్యవసాయ రంగంలో బీమా సౌకర్యము, ప్రకృతి వైపరీత్యాల పరిహారము, మార్కెట్ జోక్యం పథకం కింద నిధులు కేటాయించలేదని, పాల ఉత్పత్తిదారులకు లీటర్ కు 5 రూపాయల ఇన్సెంటివ్ ప్రోత్సాహకానికి బడ్జెట్లో నిధులు కేటాయించలేదని, భూభారతి అమల్లో రెవెన్యూ కోర్డ్ల పునరుద్ధరణ, 11 అంశాల పహాని పత్రికలో వాస్తవ సాగుదారులు కౌలుదారులు పేరు నమోదు, పంటల బోనస్, మేనిఫెస్టోలో ప్రకటించిన పంటల కనీసం మద్దతు ధరల నిర్ణయానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు లేవని ఈ రకంగా గత సంవత్సరం బడ్జెట్ 24,439 కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం 23179 కోట్లు మాత్రమే కేటాయించి 1260 కోట్లు కు తగ్గించినారని ఈ విధంగా రైతాంగాన్ని చిన్న చూపు చూడడం సరికాదని వెంటనే ఈ బడ్జెట్ను సవరించి వ్యవసాయ రంగానికి 25 వేలకోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది.

## రైతు మహోత్సవం కార్యక్రమానికి కదిలిన రైతులు

మేకార్తి దినపత్రిక మార్చి 21 గంభీరావుపేట మండల రిపోర్టర్





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం నుండివివిధ గ్రామాల రైతులు సిద్దిపేట జిల్లా నంగానూరు మండలం నర్మెట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శ న లో భాగంగా గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు ఈరోజు సిద్దిపేట లోని నర్మేట ఆయిల్ ఫ్యాక్టరీ ను సందర్శించారు అక్కడ 150 ప్రదర్శన స్టాళ్లను రైతులు సందర్శించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఆయిల్ ఫాం ఫ్యాక్టరీను రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారు ప్రారంభిస్తున్నందున ముందుగానే రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రైతే రాజుగా మారాలని ఆలోచనతోటి పూర్తిస్థాయిలో ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం పూర్తిగా మద్దతుగా ఉన్నందున వారికి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి గొప్ప కార్యక్రమంలో పాల్గొన్నందుకు గంభీరావుపేట రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రైతులు గేరుగంటి రాజనర్సు , కోటగారి లింగం, మలోతు పశీతుల్య నాయక్ , అక్కపల్లి బాలయ్య, అజ్మీరా భాస్కర్ నాయక్,ఏవో ప్రవీణ్ నాయక్ లు మరియు తది తరులు పాల్గొనారు

## అకాల వర్షాలు, పిడుగులతో నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,మంద జయ ప్రకాష్ రెడ్డి మార్చ్ 21.

వరి, మొక్కజొన్న రైతులకు 30వేల రూపాయలు, మామిడి తోట రైతులకు 50వేల రూపాయలు ఇవ్వాలి..భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట మండల కార్యదర్శి భానోత్ అనిల్ నాయక్ అక్కన్నపేట మండలం లో అకాల వర్షాల ద్వారా రైతాంగము పూర్తిగా నష్టపోయిన పరిస్థితి ఉన్నది, గతంలో తీవ్రమైన ఎండల ద్వారా బోర్లు, బావులో అడుగంటిపోయి వరి ఎండిపోయిన పరిస్థితి ఏర్పడ్డది, మూలిగే నక్క మీద తాటిపండు పడిన విధంగా అకాల వర్షాల ద్వారా వరి, మొక్కజొన్న కాపాడుకుంటే అకాల వర్షాల ద్వారా పూర్తిగా నష్టపోవడం జరుగిందని, అలాగే మామిడి తోట రైతులు కూడా అకాల వర్షం ద్వారా పూర్తిగా మామిడి రాలిపోయి నష్టపోవడం జరిగిందని లక్షలాది రూపాయల పెట్టుబడి పెట్టి చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల పూర్తిగా నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో గ్రామ గ్రామాన పర్యటించి నష్టపోయిన రైతులకు అంచనాలు వేసి పరిహారం



అందించాలని భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట మండల కార్యదర్శి భానోత్ అనిల్ నాయక్ కోరారు. గతంలో కూడా అకాల వర్షాలు, ఎండిపోయిన వరి, పండ్ల తోటలు నష్టపోయిన రైతులకు అంచనాలు వేసుకొని ఇప్పటివరకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదని, రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో పూర్తిగా ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా రైతులకు అన్యాయం జరిగినా కూడా అంచనాలు తప్పితే పరిహారము ఇప్పించడంలో పరిహాసం చేస్తున్నారని, ఇప్పటికైనా చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అంచనాలు వరి, మొక్కజొన్న వేసిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు, మామిడి తోటలకు ఎకరానికి 50వేల రూపాయలు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే జిల్లా, మండల అధికారులతో నష్ట అంచనాలు వేసి ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

## మా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

- కొత్తపల్లి గ్రామంలో సిమెంట్ బెంచీల వితరణ
- మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు లచ్చులాగారి శ్రీనివాస్ గౌడ్

మేకార్తి దినపత్రిక మార్చ్21 గంభీరావుపేట మండల రిపోర్టర్





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సిరిసిల్ల జిల్లా మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు లచ్చులాగారి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని శనివారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. మరియు కొత్తపెల్లి గ్రామంలోని వివిధ దేవాలయాల వద్ద మరియు బస్టాండ్ వద్ద ఎనిమిది సిమెంటు కుర్చీలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు పెద్దూరి పర్శా గౌడ్ తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయ ఎజెండాతో కాకుండా "ప్రజల ఎజెండాతోనే" ముందుకు వెళ్తాం.

- ఏప్రిల్ 15 వరకు గ్రామ గ్రామాన జెండాలు ఎగురవేస్తాం.
- జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్.

మేకార్తి దినపత్రిక మార్చి 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రాజకీయ ఎజెండాతో కాకుండా ప్రజల ఎజెండాతోనే రెవెన్యూ డివిజన్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ అన్నారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో మండల కన్వీనర్ బొమ్మగాని అంజయ్య గౌడ్ అధ్యక్షతన వహించగా ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష చిరకాల కోరికను నెరవేర్చడం కోసం రాజకీయ పార్టీలు జెండాలు ఎజెండాలు పక్కనపెట్టి ప్రజల ఏజెండాతో ముందుకు వెళ్తామని అన్నారు. ఈనెల 25న మండల కమిటీల సమావేశాలు నిర్వహిస్తామని, ఏప్రిల్ 1 నుండి 15 వరకు గ్రామస్థాయిలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి 15వ తేదీన గ్రామ గ్రామాన రెవెన్యూ డివిజన్ జేఏసీ జెండాలు ఎగరవేస్తామని అన్నారు. నూతనంగా గెలిచిన సర్పంచులు రెవెన్యూ డివిజన్ సాధన కోసం తీర్మానాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందే అశోక్, అందే బీరయ్య, బస్వగల్ల సిద్దయ్య, బుట్టి సత్యనారాయణ,కర్క తిరుపతిరెడ్డి, గుర్జకుంట సర్పంచ్ కాశెట్టి



పాండు, బొమ్మగోని అంజయ్య, మాదాసు బాలకృష్ణ, ఈరి భూమయ్య, పిల్లి చంద్రం, జంగిలి యాదగిరి, తాడెం వెంకటస్వామి, పోలోజు వెంకటాద్రి, కుడిక్యాల బాల్ మోహన్, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, పాకాల ఇసాక్, సుందరగిరి భాస్కర్, శ్రీరామ్ మల్లేశం, బస్వగల్ల రమేష్, గూడెపు సుదర్శన్, గుండె ఉదయ్, టోనీ బక్కల్, ఎగుర్ల ఎల్లయ్య, బింగి పోశయ్య, గోమారపు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మల్టీ జోన్ ఐజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక, మార్చ్ 21 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

జిల్లాకు విచ్చేసిన మల్టీ జోన్ ఐజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి కి జిల్లా పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాలచే గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,సర్కిల్ వారీగా శాంతి భద్రతల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు



తీసుకోవాలని, ప్రజలకు భద్రతాభావం కలిగేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది చట్టాలపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని, నమోదు అయిన కేసులలో దర్యాప్తు నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందేలా పోలీస్ యంత్రాంగం మరింత సమర్థవంతంగా



పనిచేయాలని తెలిపారు.అన్ని పోలీస్ స్టేషన్లలో 5ం లో బాగంగా రికార్డుల నిర్వహణను సక్రమంగా ఉంచాలని,జిల్లాలో ప్రోయాక్టివ్, విజిబుల్, కమ్యూనిటీ పోలీసింగ్ పై దృష్టి సారించాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై,గంజాయి వంటి మాదకద్రవ్యాలపై నిఘాను కఠినతరం చేయాలని ఆదేశించారు ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరే లక్ష్యంతో చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక"లో భాగంగా అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు శ్రీనివాస్,నాగేశ్వరరావు, వెంకటేష్,వెంకటేశ్వర్లు,రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,సురేష్,పాల్గొన్నారు.

## ఘనంగా ఉమామహేశ్వర కళ్యాణం

మేకార్తి దినపత్రిక మార్చి 21 గంభీరావుపేట





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో నీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున శ్రీ మామ్మాయి దేవి ఆలయంలో ఉమామహేశ్వర కళ్యాణం వైభోగంగా నిర్వహించడం జరిగింది. గత 33 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా వైభవ పీతంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నమన్నారు ఈ కార్యక్రమమును సంఘ సభ్యుల ఐక్యతతో నిర్వహించటం జరుగుతుంది.ఉదయం పుణ్యాహవాచనంతో ప్రారంభమై అమ్మవారి అభిషేకం,కళ్యాణం ,హోమం, కుంకుమ పూజ తదనంతరం అన్నప్రసాద కార్యక్రమం,సాయంత్రం స్వామివారిని గరుడ సేవపై పురవీధుల గుండా విచ్చేసి మంగళ హారతులతో ఊరేగింపుగ స్వామివారు దర్శనమిస్తారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మనుమయ సంఘం సభ్యులు,భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి సేవలో తరించారు.

## గంభీరావుపేట లో ఘనంగా రంజాన్ వేడుకలు

- హాజరైన రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని

మేకార్తి దినపత్రిక మార్చి 21 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఈద్గాహ్‌లో ఈదుల్ ఫితర్ నమాజ్ ఉదయం 9:30 గంటలకు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ నమాజ్ మరియు ఖుత్బాను జామియా మసీదు ఖతీబ్ మరియు ఇమామ్ హాఫిజ్ అబుల్ కలాం నిర్వహించారు. తన ప్రసంగంలో ఆయన పవిత్ర రమజాన్ మాసపు ప్రాముఖ్యత, తక్వా, సహనం మరియు సోదరభావం గురించి వివరంగా మాట్లాడి, ఈ మాసపు ఆధ్యాత్మిక విలువలను జీవితంలో కొనసాగించాలని ముస్లింలకు సూచించారుసాంప్రదాయ ప్రకారం తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మత్ ఉల్లా హుస్సేని తన స్వగ్రామమైన గంభీరావుపేటకు విచ్చేసి ఈద్ నమాజ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఐక్యతను పెంపొందించుకోవాలని, సామాజిక సౌహార్దతను బలోపేతం చేయాలని కోరారు. అలాగే స్థానిక మైనారిటీల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు నమాజ్ అనంతరం



దేశం మరియు సమాజం శాంతి, భద్రత, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించబడ్డాయి. ఈద్గాహ్‌లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని ఒకరికి ఒకరు ఈద్ శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈద్గాహ్ నిర్వాహకులు, పట్టణ ప్రముఖులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నమాజ్ నిర్వహణకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు।

## నీటి ఎద్దడి తీర్చిన సర్పంచ్ మల్లు గారి పద్మ

మేకార్తి దినపత్రిక మార్చి 21 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ 11 వ వార్డు లో మార్కండేయ దేవాలయం పరిధిలో తీవ్ర నీటి కొరత ఉన్నదని ప్రజలు కోరగా వారి నీటి కష్టాలను వార్డ్ సభ్యులు దేవసానికృష్ణ సర్పంచ్ మల్లుగారి పద్మ గారి దృష్టి కి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి నిరుపయోగం లో ఉన్న బోర్ బావి లో మోటార్ పంపు సెట్ ను గ్రామ పంచాయతీ నిధులతో వేసి నీటి కష్టాలను తీర్చారు. సర్పంచ్ మల్లుగారి పద్మ గారు మాట్లాడుతూ ఎండాకాలం ఉన్నందున నీటిని పొదుపు గా వాడుకోవాలని సూచించారు వార్డు నీటి కష్టాలను తీర్చినందుకు వార్డ్ ప్రజలు సర్పంచ్ మల్లుగారి పద్మ గారికి గ్రామ పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి గారికి వార్డ్ సభ్యులు దేవసాని కృష్ణ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన గృహప్రవేశానికి హాజరయిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



మేకార్తి దినపత్రిక మార్చి 21 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

తుక్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తోగుట మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య. నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి .మరియు ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి.మరియు తొగుట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్). తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి. సర్పంచ్ లు తొగుట గ్రామ సర్పంచ్ పాగాల శోభ కొండల్ రెడ్డి తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు కళావతి స్వామి. సీనియర్ నాయకులు సిలివేరి రామ్ రెడ్డి. బూస నిరంజన్ రెడ్డి. తోగుట ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఉల్లెంగుల సాయికుమార్. మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ బెజ్జనబోయిన ప్రవీణ్. రాములు. తొగుట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ తుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వామి. మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణమహా అభియాన్ శిక్షణ తరగతులు





మేకార్తి దినపత్రిక మార్చి 21
గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండలం అధ్యక్షులు కోడే రమేశ్ ఆధ్వర్యంలో మండల ప్రొసీక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ప్రశిక్షణ తరగతుల మండల ఇంచార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారం సంతోష్ రెడ్డి బూతు నిర్మాణం గురించి మరియు అంత్యోదయ కేంద్ర ప్రభుత్వం పథకాలు గురించి మరియు జిల్లా స్పెషల్ మీడియా కన్వీనర్ కిరణ్ నాయక్ సోషల్ మీడియా సరల్ యాప్ గురించి వివరించగా జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు కార్య పద్ధతి , పార్టీ సంస్థ గత నిర్మాణం అనే అంశంపై వక్తగా మరియు సైద్ధాంతిక సిద్ధాంతం అనే అంశంపై వక్తగా సీనియర్ నాయకులు గరిపెల్లి ప్రభాకర్ గారు సంస్థ నిర్మాణం గురించి వివరించడం జరిగింది. కోడె రమేశ్ మాట్లాడుతూ ప్రశిక్షణ తరగతులు నేటితో ముగియడంతో ఈ శిక్షణ తరగతులలో పాల్గొని విజయవంతం చేసిన వక్తలకు సహకరించిన పత్రిక అన్నలకు పార్టీ నాయకులకు శిక్షణ తరగతులకు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల వార్డు మెంబర్లు మండల పదాధికారులు సీనియర్ నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భార్య చనిపోయిందని యస్ఐ సూసైడ్

మేకార్తి దినపత్రికా మార్చి 21 విజయ్ మోహన్ రెడ్డి
కరీంనగర్ రూరల్ రిపోర్టర్



కరీంనగర్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ యాదవ్ జమ్మికుంట మండలం సీతంపేటలోని అత్తగారింట్లో బలవన్మరణానికి పాల్పడ్డారు. రెండు రోజుల క్రితమే ఆయన భార్య దివ్య కడుపునొప్పి భరించలేక గన్నేరు పప్పు తిని ఆత్మహత్య చేసుకోగా, మనస్తాపానికి గురైన ఎస్సై సైతం ప్రాణాలు తీసుకున్నారు. వరుస మరణాలతో ఇద్దరు చిన్న పిల్లలు అనాథలయ్యారు. మృతదేహాన్ని జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మేకార్తి దినపత్రిక మార్చి 21 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత. ఈరోజు ఉదయం పెట్రోలింగ్ చేస్తున్న పోలీసు వారికి పెద్ద కాలువ నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గంభీరావుపేట కు చెందిన ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడంజరిగిందని ఎస్సై. పి అనిల్ కుమార్ తెలిపారు

## రైతు మహోత్సవ కార్యక్రమం

మేకార్తి దినపత్రిక మార్చి 21
విజయ్ మోహన్ రెడ్డి కరీంనగర్ రూరల్ రిపోర్టర్




తేది:22-03-2026 ఆదివారం రోజున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిచే రైతు మహోత్సవ కార్యక్రమం ప్రారంభించబడుతుంది మరియు గౌరనీయులు మన నియోజకవర్గం మంత్రి గారి శ్రీ పొన్నం ప్రభాకర్ గారి ఆదేశానూసారంగా కార్యక్రమంలో మన గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు,అందరూ అధిక సంఖ్య లో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. అలాగే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శన,150 ప్రదర్శన స్టాళ్ళ సందర్శన, రైతులు-శాస్త్రవేత్తలతో చర్చ గోష్ఠి కార్యక్రమం కలదు కొత్తకొండ, చంటయ్యపల్లి, ధర్మారం, మల్లారం, రసూల్ పల్లి, వీర్లగడతండా రైతులకి తెలియజేయునది ఏమనగా రేపు తేదీ 22/03/2026 రోజున ఉదయం 9:30 గంటలకు బస్సు లికొత్తకొండ నుండి బయలుదేరి తర్వాత మల్లారం గ్రామస్తులు ఎక్కగలరు దయచేసి ఇట్టి అవకాశంను రైతులు అందరూ సద్వినియోగం చేసుకోగలరని కోరుతున్నాము. మండల్ వ్యవసాయ శాఖ అధికారులు కోరడం జరిగింది

# పల్లెల్లో విచ్చలవిడిగా బెల్టు దుకాణాల నిర్వహణ

- చీప్ లిక్కర్ నుంచి అన్ని బ్రాండ్ల అమ్మకాలు.
- నిత్యం తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు..
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖాధికారులు...





మేకార్తి దినపత్రిక మార్చి 21 గంభీరావుపేట మండల రిపోర్టర్
పట్టణాలు పల్లెలు అన్న తేడా లేకుండా బెల్ట్ షాపుల్లో మందుతో పాటు చుక్క.. ముక్క..కిక్కు.. పల్లెల్లో నేడు ట్రెండ్గా మారిపోయింది. వేకువజాము మొదలు.. అర్ధరాత్రి వరకు.. చీప్ లిక్కర్ నుంచి కాస్లీ మందు వరకు.. ఏ బ్రాండ్ కావాలన్నా.. కేరాఫ్ బెల్ట్షాపులుగా పరిస్థితి తయారైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తున్నారు, పేద, సామాన్య మందుబాబుల 'బెల్ట్' తీస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పట్టణాలు, పల్లెలు అన్న తేడా లేకుండా బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. ప్రతి గ్రామంలో గల్లీకొక దుకాణం ఉందంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం, అధికారుల నిఘా లేకపోవడంతో బెల్ట్ దుకాణాల దందా జోరుగా సాగుతున్నది. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటూ విమర్శలు వస్తున్నాయి,

## జాతీయ స్థాయి అవార్డు అందుకోబోతున్న డా. రాజ్ కుమార్ జాదవ్ సేవా స్ఫూర్తికి ప్రతిష్ఠాత్మక గౌరవం

మేకార్తి దినపత్రిక, మార్చ్ ప్రతినిధి



తెలంగాణకు చెందిన ప్రముఖ వైద్యుడు, సామాజిక సేవకుడు డా. రాజ్ కుమార్ జాదవ్ జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణం. ప్రజా సేవలో ఆయన చూపిస్తున్న అంకితభావం, నిస్వార్థ వైద్య సేవలు, సమాజంలోని అన్ని వర్గాల పట్ల చూపుతున్న మమకారం ఆయనను ఈ గౌరవానికి అర్హుడిగా నిలబెట్టాయి.ప్రభుత్వ అధికారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మరోవైపు ప్రజా మరియు కుల చైతన్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా పేద మరియు వెనుకబడిన వర్గాలకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ఆయన సేవా తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. తన వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా, సేవా మార్గంగా భావించి నిరంతరం కృషి చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ నేపథ్యంలో "గ్లోబల్ గోర్ అసోసియేషన్" బంజారా సోషల్ ఌ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ఎంపిక కావడం విశేషం. కర్ణాటక రాష్ట్రంలోని విజయనగర జిల్లాలో ఈరోజు నిర్వహించబడుతున్న ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో డా. రాజ్ కుమార్ జాదవ్ పాల్గొని అవార్డును స్వీకరించనున్నారు.సమాజానికి అంకితభావంతో సేవలందిస్తూ, తన కృషితో అనేక మందికి ప్రేరణగా నిలుస్తున్న గౌరవనీయులు డా. రాజ్ కుమార్ జాదవ్ కి ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం.శ్రీనివాస్ నాయక్ స్టేట్ బ్యూరో, నిజం న్యూస్

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



మేకార్తి దినపత్రిక, మార్చ్ ప్రతినిధి
అన్ని కంపార్ట్మెంట్లు నిండి, శిలాతోరణం వరకు క్యూలైన్లో వేచివున్న భక్తులు
శ్రీవారి సర్వదర్శనానికి 4 నుంచి 6 గంటల సమయం
నిన్న శ్రీవారిని దర్శించుకున్న 69,008 మంది భక్తులు

## మా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

మేకార్తి దినపత్రిక, మార్చ్ ప్రతినిధి

**కొత్తపల్లి గ్రామంలో సిమెంట్ బెంచీల వితరణ**
**-మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు లచ్చులాగారి శ్రీనివాస్ గౌడ్**






గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సిరిసిల్ల జిల్లా మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు లచ్చులాగారి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని శనివారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. మరియు కొత్తపెల్లి గ్రామంలోని వివిధ దేవాలయాల వద్ద మరియు బస్టాండ్ వద్ద ఎనిమిది సిమెంటు కుర్చీలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు పెద్దూరి పర్శా గౌడ్ చీ దేవగౌడ్ ూ రాజు తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో ఘనంగా రంజాన్ వేడుకలు



మేకార్తి దినపత్రిక మార్చి వేములవాడ
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం చంద్రగిరి గ్రామంలో రంజాన్ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ ముత్త సంజన మహేష్ పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవాభావంతో, ఐక్యతతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు సర్పంచ్ సంజన మహేష్ను, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈర్నాల రాజు, వార్డు సభ్యులు ఎడెల్లి మరియా మల్లయ్య, ఎడెల్లి సుదర్శన్, షేక్ ఇబ్రహీం మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



మేకార్తి దినపత్రిక మార్చి 21 ప్రతినిధి
రంజాన్ పర్వదినం సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారిని శనివారం ఎర్రవెల్లి నివాసంలో వారి చిన్ననాటి స్నేహితుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహమ్మద్ జహంగీర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జుబేర్ మహమ్మద్, వారి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# మీ పార్టీకో దండం రా బాబు!

**- ఖరారైన జీవన్ రెడ్డి రాజీనామా ముహూర్తం.!**
**- ఫలించని మంత్రుల బుజ్జగింపులు..**

మేకార్తి దినపత్రిక మార్చ్ 21 జిల్లా రంగారెడ్డి

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి జగిత్యాల పులిగా పేరుగాంచిన సీనియర్ నేత, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిపైనే ఉంది. నలభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం, కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచలమైన విధేయత కలిగిన ఒక ధీశాలి.. ఇప్పుడు అదే పార్టీకి 'గుడ్ బై' చెప్పే దిశగా అడుగులు వేయడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. అయితే జీవన్ రెడ్డిని పార్టీ వీడకుండా చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ రంగంలోకి దిగింది. మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. జీవన్ రెడ్డి ఇంటికెళ్లి బుజ్జగింపులు చేశారు. అయితే అవి ఫలించలేదు.జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత చేజారితే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీకి భారీ నష్టం జరుగుతుందని గ్రహించిన కాంగ్రెస్ హైకమాండ్..మంత్రులను పంపించింది..జీవన్ రెడ్డి నివాసంలో వీళ్లు గంటల తరబడి చర్చలు జరిపారు. "మీరు పార్టీకి మూలస్తంభం, మీ గౌరవానికి భంగం కలగకుండా చూస్తాం" అని హామీ ఇచ్చినట్లు



సమాచారం. అయితే, జీవన్ రెడ్డి మాత్రం మెత్తబడలేదు. తన అనుచరులపై కేసులు పెట్టడం,అభివృద్ధి పనుల్లో తనను పక్కన పెట్టడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ, "ఇక గౌరవం లేని చోట ఉండలేను" అని కుండబద్దలు కొట్టినట్లు తెలుస్తోంది. అంతకుముందు ఆయన బీఆర్ఎస్ నేతలతో కలిసి రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు.

**అదును చూసి అందుకోవడమేనా?**

పార్టీ వీడేందుకు జీవన్ రెడ్డి సిద్ధమయ్యారన్న సమాచారం వినగానే ప్రత్యర్థి పార్టీలు అలర్ట్ అయ్యాయి.ఆయన్ను తమ పార్టీలోకి లాగేందుకు బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. జీవన్ రెడ్డి కూడా బీఆర్ఎస్ లో చేరేందుకు సుముఖంగా ఉన్నట్టు సమాచారం.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లతో ఆయన చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది.జీవన్ రెడ్డికి ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో సముచిత స్థానంతో పాటు,పార్టీలో కీలక బాధ్యతలు ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చినట్లు టాక్. ఈ నెల 25న ఆయన కాంగ్రెస్ పార్టీకి అధికారికంగా గుడ్ బై చెప్పే అవకాశం కనిపిస్తోంది. ఆ తర్వాత భారీ బహిరంగ సభ ద్వారా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉంది..మరోవైపు బీజేపీ కూడా జీవన్ రెడ్డి లాంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేత కోసం గట్టి ప్రయత్నాలు చేస్తోంది.కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఇప్పటికే రంగంలోకి దిగి జీవన్ రెడ్డిని సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి.హిందుత్వ ఓటు బ్యాంక్‌కు జీవన్ రెడ్డి వ్యక్తిగత చరిష్మా తోడైతే, ఉత్తర తెలంగాణలో తిరుగుండదని బీజేపీ వ్యూహం. అయితే బీజేపీలో చేరికపై ఆయన ఆసక్తిగా లేనట్టు తెలుస్తోంది.

**ఉమ్మడి జిల్లాలలు ఎఫెక్ట్ పడేనా?**

జీవన్ రెడ్డి గనుక కాంగ్రెస్‌ను వీడితే, అది కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితం కాదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లో కూడా కాంగ్రెస్‌పై ప్రభావం పడుతుంది. ఆయనతో పాటు వందలాది మంది ముఖ్య అనుచరులు, స్థానిక సంస్థల ప్రతినిధులు పార్టీ వీడే అవకాశం ఉంది.జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్ లో మూడు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం.కార్యకర్తలు, నాయకులతో భేటీ అనంతరం మూకుమ్మడిగా పార్టీకి, పార్టీ పదవులకు రాజీనామా..అనుచరులు, నాయకులతో చర్చించిన అనంతరం భవిష్యత్తు కార్యాచరణపై ప్రకటన.

# రంజాన్ పండుగ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్.

మేకార్తి దినపత్రిక

రంజాన్ పండుగను పురస్కరించుకుని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరీమణులకు చీరలు పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ మరియు లయన్స్ క్లబ్ చైర్మన్ శ్రీ మాద్రి జైపాల్ ముదిరాజ్



గారితో పాటు ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని చీరలను అందజేశారు.ఈ సందర్భంగా, పృథ్వీరాజ్ గారు రంజాన్ మాసం త్యాగం, భక్తి, సహనం మరియు సేవకు ప్రతీక అని తెలిపారు. ముస్లిం సోదరులు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజెప్పుతూ, ఈ పవిత్ర మాసం ప్రతి కుటుంబానికి శాంతి, ఆనందం మరియు ఆరోగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో శ్రీ ప్రతాప్ గౌడ్ గారు, మతీన్ గారు, సాయి తేజ గారు, రమేష్ గారు, అలీ గారు, అంబరీష్ గారు, అలాగే లయన్స్ క్లబ్ మరియు వీణ= ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీలో ఈద్గాల వద్ద క్లీన్ చేయించి టెంటు వేయించిన చైర్మన్ కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ చిట్టిబాబు

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆదేశాను సారం**

మేకార్తి దినపత్రిక



ఈరోజు ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ పరిధిలోని జోగిపేట మరియు ఆందోల్ ఈద్గాలో క్లీన్ చేసి టెంట్ సౌకార్యాన్ని .రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణ రెడ్డి . మరియు వైస్ చైర్మన్ చిట్టిబాబు అన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్బాస్ అలీ భాయ్ ఆధ్వర్యంలో . ఏర్పాటు చేశారు ఇందులో పాల్గొన్న. కాంగ్రెస్ నాయకులు ఎండి నజీర్ అహ్మద్. చోటు ఖాన్. అడ్డు. మరియు మైనార్టీ లీడర్లు తదితరులు పాల్గొన్నారు

# బొప్పనపల్లి హనుమాన్ మందిరంలో వైభవంగా పరాభావ నామ సంవత్సర ఉగాది వేడుకలు

మేకార్తి దినపత్రిక

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని బొప్పనపల్లి గ్రామంలో ఉగాది పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం రాత్రి గ్రామ సమీపంలోని హనుమాన్ దేవాలయంలో గ్రామస్తులందరూ కలిసి నూతన తెలుగు సంవత్సరాదిని ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో హనుమంతుడికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు ఈ ఏడాది రాశి ఫలాలు, వర్షాపాతం, మరియు దేశ కాల పరిస్థితులను వివరిస్తూ పంచాంగ శ్రవణం చేశారు. కొత్త సంవత్సరంలో గ్రామానికి చేకూరే శుభాల గురించి తెలుసుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపారు. ఉగాది పండుగ ప్రత్యేకత అయిన షడ్రుచుల పచ్చడిని శాస్త్రోక్తంగా తయారు చేసి, స్వామివారికి నివేదించిన అనంతరం గ్రామస్తులందరికీ పంపిణీ చేశారు. జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఈ పచ్చడి ప్రసాదం ద్వారా చాటిచెప్పారు.ఈ ఆధ్యాత్మిక



కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు మరియు ప్రముఖులు చురుగ్గా పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో సర్పంచ్: అమృత్ ఉప సర్పంచ్: రాములు మాచే సర్పంచ్ బాలయ్య వార్డు మెంబర్ శిరోమణి గ్రామస్తులు మాలిపట్లోల శ్రీకాంత్ రెడ్డి, దిగంబర్ రెడ్డి, కిష్టారెడ్డి, శేఖర్ రెడ్డి, గొల్ల సిద్ధప్ప మనయ్య లక్ష్మయ్య సంగన్న తదితరులు పాల్గొన్నారు.?గ్రామమంతా ఉగాది పండుగ పూట భక్తి కీర్తనలతో, ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. గ్రామస్తులందరూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకను ముగించారు.

# రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసిన, బాదావత్ బాలు నాయక్

మేకార్తి దినపత్రిక

చెన్నారావుపేట జల్లి గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని మతసామరస్యానికి ప్రతీకైన రంజాన్ మాసం ఈద్గా నందు నిరుపేద ముస్లిం



మహిళలకు ఈద్ కా తోఫా కిట్ల పంపిణీ చేసిన క్రమ కాంగ్రెస్ అధ్యక్షులు బాధావతు బాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద ముస్లింలు రంజాన్ పండుగ జరుపుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద మహిళా ముస్లింలకు తోఫా కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని మైనార్టీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కులమతాలకతీతంగా లౌకిక వాదానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ,కుల పెద్దలు యాకూబ్ పాషా, నాయకులు జరుపుల ప్రవీణ్, వల్లజి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల బీభత్సం: సిద్దాపూర్‌లో కుప్పకూలిన జొన్న చేను.. కన్నీరు మున్నీరవుతున్న రైతు రాములు

మేకార్తి దినపత్రిక

ఝరాసంగం మండలం లో సిద్ధాపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా వాతావరణంలో సంభవించిన మార్పుల వల్ల కురిసిన అకాల వర్షాలు, గాలివానలు రైతుల ఆశలపై నీళ్లు చల్లాయి. సిద్ధాపూర్ గ్రామంలోని రైతులు సాగు చేసిన జొన్న పంటలు చేతికి వచ్చే తరుణంలో ప్రకృతి ప్రకోపానికి గురవ్వడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.?ముఖ్యంగా సిద్ధాపూర్ గ్రామానికి చెందిన రైతు రాములు తన పొలంలో ఎంతో కష్టపడి జొన్న పంటను



సాగు చేశారు. పంట బాగా పండి, మరికొద్ది రోజుల్లో కోతకు వస్తుందనుకుంటున్న తరుణంలో కురిసిన భారీ వర్షానికి జొన్న చేను పూర్తిగా నేలకొరిగింది. విత్తనాలు, ఎరువులు, మరియు కూలీల కోసం రాములు వేల రూపాయలు అప్పు చేసి పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు పంట మొత్తం నీటిపాలవ్వడంతో అసలు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గాలివాన ధాటికి గింజ నల్లబడటం లేదా మొలకలు వచ్చే ప్రమాదం ఉండటంతో మార్కెట్‌లో ఈ పంటకు సరైన ధర లభించదని రైతు వాపోతున్నారు.అకాల వర్షాలతో నష్టపోయిన రాములు వంటి సామాన్య రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన జొన్న చేనును పరిశీలించాలని. పంట నష్టం అంచనా వేసి, బాధిత రైతులకు తక్షణమే ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు."ఏడాది పొడవునా కష్టపడి సాగు చేసిన పంట, చేతికి వచ్చే సమయంలో ఇలా కళ్లముందే నేలపాలవ్వడం గుండెను కలచివేస్తోంది" అని రైతు రాములు కన్నీటి పర్యంతమయ్యారు.

# వట్టిపల్లి గ్రామంలో 10 లక్షల సిసి రోడ్డు పనులు ప్రారంభించిన పట్టుపల్లి సర్పంచ్ రవీందర్

**- ఉప సర్పంచ్ హమ్మద్ హుస్సేన్**



మేకార్తి దినపత్రిక

ఆందోల్ నియోజకవర్గం లోని వట్టిపల్లి మండలం వట్ పల్లి గ్రామంలో మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం వట్టిపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ గుడి వద్ద నుండి పదిలక్షల సిసి రోడ్డు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అహమ్మద్ హుసేన్, వర్డ్ మెంబర్ బగ్గీ ఇస్మాయిల్, నర్సింహా గౌడ్ ,యాదయ్య, గౌడ సంగమ్ నాయకులు , గ్రామ సీనియర్ నాయకులు యువనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .....

# విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యం

**- బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ గౌడ్**

మేకార్తి దినపత్రిక

రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ గౌడ్ విమర్శించారు. గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ. 7,600 కోట్లు పెండింగ్‌లో



ఉన్నాయని తెలిపారు.ఈ పరిస్థితి కారణంగా ప్రైవేట్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో అయినా విద్యారంగానికి తగిన నిధులు కేటాయిస్తారని ఆశించామని, కానీ అరకొర కేటాయింపులతో మరోసారి నిరాశపరిచిందని విమర్శించారు.విద్యాశాఖలో నిధుల కొరత కారణంగా ఫీజు బకాయిలు పెరిగిపోవడంతో పాటు, శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలు సైతం చెల్లించలేని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే ప్రభుత్వం విద్యార్థుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com